# తొలి అక్షరం

తెలుగు దిన పత్రిక

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 29 పేజీలు - 6 సోమవారం 23 డిసెంబర్ 2024


## మైనార్టీ బాలికల గురుకులంలో విద్యార్థిని మృతి

**తొలి అక్షరం/జహీరాబాద్,డిసెంబర్ 22:** తెలంగాణలో మరో గురుకుల పాఠశాల విద్యార్థిని మృతి చెందింది. సంగారెడ్డి జిల్లాలోని జహీరాబాద్ బూచినెల్లి మైనార్టీ బాలికల గురుకులంలో రాత్రి భోజనం అనంతరం తన రూమ్‌కి వెళ్లే క్రమంలో మెట్లపై నుంచి జారిపడ్డ మరణించినట్లు తెలుస్తోంది. జహీరాబాద్ పట్టణంలోని జమాలియా కాలనీకి చేందిన 9వ తరగతి విద్యార్థిని సాధియా(14) తీవ్రంగా గాయపడడంతో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రథమ చికిత్స అందించి మెరుగైన వైద్యం కొరకు హైదరాబాద్లోని గాంధీ ఆసుపత్రికి తరలించారు. అయితే, పరిస్థితి విషమించడంతో చికిత్స పొందుతూ సాదియా మృతి చెందినట్లు సమాచారం. కాగా, రాష్ట్రంలో ఇటీవల కాలంలో గురుకుల స్కూల్స్ వరుస సంఘటనలు చోటుచేసుకుంటున్నాయి. పలువురు విద్యార్థులు కలుషిత ఆహారం తిని తీవ్ర అస్వస్థతతో ఆస్పత్రుల పాలవు తున్నారు. ఇప్పటికే ఓ విద్యార్థిని ప్రాణాలు కోల్పోయింది.



## సినీ ప్రముఖుల ఇళ్లపై దాడిని

# ఖండిస్తున్నా: రేవంత్ రెడ్డి

**తొలి అక్షరం/హైదరాబాద్:డిసెంబర్ 22 :** సినీ ప్రముఖుల ఇళ్లపై దాడి ఘటనను ఖండిస్తున్నానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. శాంతి భద్రతల విషయంలో కఠినంగా వ్యవహరించాలని డిజిపి, సిపికి సిఎం ఆదేశించారు. శాంతిభద్రతల విషయంలో ఎలాంటి అలస త్వాన్ని సహించమని హెచ్చిరంచారు. సంధ్య థియేటర్ ఘటన లో సంబంధంలేని పోలీస్ సిబ్బంది స్పందించకుండా ఉన్నతా ధికారులు చర్యలు తీసుకోవాలని రేవంత్ ఆదేశాలు జారీ చేశారు. జూబ్లీహిల్స్ లోని సినీ నటుడు అల్లు అర్జున్ ఇంటిపై ఒయు జెఎసి దాడి చేసిన విషయం తెలిసిందే. ఈ దాడికి సం బంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది.

## నితీశ్, మోడీ సారథ్యంలో

# బీహార్‌లో ఎన్‌డిఎ పోటీ

● ఉప ముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరి విస్పష్ట ప్రకటన



**తొలి అక్షరం/న్యూఢిల్లీ, డిసెంబర్ 22 :** బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్, ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలో ఎన్‌డిఎ వచ్చే ఏడాది రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, బిజెపి నేత సామ్రాట్ చౌదరి ఆదివారం విస్పష్టంగా ప్రకటించారు. ఢిల్లీలో బిజెపి ప్రధాన కార్యాలయంలో విలేకరుల గోష్ఠిలో మాట్లాడుతూ చౌదరి 'గందరగోళం ఏమీ లేదు' అని చెప్పారు. ఎన్నికల్లో నితీశ్‌ను తమ నేతగా ప్రచారం చేయడంపై ఎన్‌డిఎ పునరాలోచించవచ్చునంటూ సాగుతున్న ఊహాగానాలపై వ్యాఖ్యానించవలసిందని మీడియా అడిగినప్పుడు ఆయన ఆ స్పష్టీకరణ ఇచ్చారు. ఇటీవల ఒక వార్తా చానెల్‌తో ఇంటర్వ్యూలో కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు చౌదరి ఆ విధంగా స్పందించారు.మహారాష్ట్రలో ఇటీవల విజయవంతంగా వ్యవహరించిన రీతిలోనే ముఖ్యమంత్రి అభ్యర్థిని ప్రకటించకుండానే బీహార్‌లో ఎన్నికలకు ఎన్‌డిఎ వెళుతుందా అని అమిత్ షాను అడిగారు. బిజెపి మాజీ అధ్యక్షుడు, పార్టీ ప్రధాన వ్యూహకర్తగా ఇప్పటికీ పరిగణిస్తున్న అమిత్ షా కొద్ది విరామం అనంతరం సమాధానం ఇస్తూ, 'మేము కలసి కూర్చొని నిర్ణయిస్తాం. మేము నిర్ణయం తీసుకున్నప్పుడు మీకు తెలియజేస్తాం' అని చెప్పారు. 2025 ఎన్నికల్లో నితీశ్‌ను సిఎం అభ్యర్థిగా ప్రకటించరాదని బిజెపి పట్టుబట్టవచ్చుననే ఊహాగానాలకు ఆ సమాధానం తావు ఇచ్చింది. చౌదరి ఆ ఊహాగానాలను తోసిరాజంటూ, 'ఎన్‌డిఎ బీహార్‌లో నితీశ్ కుమార్, ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలో పని చేస్తోంది. ఆ ఇద్దరు నేతల నాయకత్వంలో మేము ఎన్నికల్లో పోటీని కొనసాగిస్తాం' అని తెలియజేశారు. '2020లో మేము (నితీశ్‌ను ఎన్‌ఎడి సిఎం అభ్యర్థిగా ప్రకటించిన తరువాత పోటీ చేశాం. ఇప్పటి వరకు మేము ముఖ్యమంత్రిగా నితీశ్ కుమార్‌నే పరిగణిస్తు న్నాం. భవిష్యత్తులో కూడా మేము నితీశ్ కుమార్, నరేంద్ర మోడీ నాయకత్వంలో ఎన్నికల్లో పోటీ చేస్తాం' అని బీహార్ ఉప ముఖ్యమంత్రి చౌదరి స్పష్టం చేశారు. 243 మంది సభ్యులు ఉన్న బీహార్ శాసనసభకు 2025 ద్వితీయార్ధంలో ఎన్నికలు జరగవలసి ఉంది.

## సంధ్య థియేటర్ తొక్కిసలాట.. బౌన్సర్లకు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చిన సీపీ సీవీ ఆనంద్




# రాహుల్‌కు బరైలీ కోర్టు సమన్లు

● ఆర్థిక సర్వేపై వ్యాఖ్యల పర్యవసానం



**తొలి అక్షరం/బరైలీ (యుపి),డిసెంబర్ 22 :** లోక్‌సభ ఎన్నికల సమయంలో ఆర్థిక సర్వేకు సంబంధించి చేసిన వ్యాఖ్యలకు కాంగ్రెస్ ఎంపి, లోక్‌సభలోని ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ జనవరి 7న తమ ముందు హాజరు కావాలంటూ బరైలీలో ఒక న్యాయస్థానం ఆయనకు సమన్లు జారీ చేసింది. జిల్లా, సెషన్స్ కోర్టు న్యాయమూర్తి సుధీర్ కుమార్ శనివారం రాహుల్‌కు నోటీస్ జారీ చేశారు. అఖిల భారత హిందు మహాసంఘ్ మండల అధ్యక్షుడు పంకజ్ పాఠక్ దాఖలు చేసిన పిటిషన్‌పై సమన్లు జారీ చేయడమైంది. రాహుల్‌పై ఒక కేసు నమోదు చేయాలనే అభ్యర్థనతో పాఠక్ తొలుత ఆగస్టులో ఎంఎల్ఎఎంపి కోర్టు, సిజెఎం కోర్టును ఆశ్రయించారు. అయితే. కోర్టు ఆగస్టు 27న ఆ అభ్యర్థనను తిరస్కరించింది.దీనితో పాఠక్ సెషన్స్ కోర్టులో రివిజన్ పిటిషన్ దాఖలు చేశారు. ఆ పిటిషన్‌ను పురస్కరించుకునే రాహుల్‌కు సమన్లు జారీ అయ్యాయి. 'బలహీన వర్గాల శాతం అధికంగా ఉన్నప్పటికీ వారి ఆస్తుల శాతం బాగా తక్కువగా ఉన్నది. ఈ పరిస్థితే కొనసాగినట్లయితే అధిక జనాభా ఉన్నవారు మరిన్ని ఆస్తులు కోరగలరు' అని రాహుల్ లోక్‌సభ ఎన్నికల సమయంలో ఆరోపించినట్లు పాఠక్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న న్యాయవాది వీరేంద్ర పాల్ గుప్తా పిటిషన్‌లో వాదించారు. రాహుల్ ఆ వ్యాఖ్యలతో బలహీన వర్గాలను రెచ్చగొట్టే యత్నం చేశారని, ఆ వ్యాఖ్యల లక్ష్యం 'రాజకీయ లబ్ధి కోసం వర్గ విద్వేషం సృష్టి' అని గుప్తా ఆరోపించారు.




# రేషన్‌కార్డుల జారీకి రెడీ

- పెండింగ్ దరఖాస్తులకు త్వరలో మోక్షం
- రేషన్ కార్డుల కోసం దాదాపు 4.5 లక్షల మంది దరఖాస్తు
- సంక్రాంతి తర్వాత కొత్త కార్డుల జారీకి ప్రభుత్వం కసరత్తు
- ఈ నెలాఖరులోగా కొత్త కార్డుల అర్హతలు..మార్గదర్శకాలు
- ఎలక్ట్రానిక్ చిప్‌తో కొత్త రేషన్ కార్డులు జారీ
- సంక్రాంతి తర్వాత కొత్త రేషన్ కార్డులు : పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



## అధికారం ఉందని అసెంబ్లీ సాక్షిగా అబద్దాలు చెబితే నిజమవుతాయా?: కేటీఆర్

**తొలి అక్షరం/హైదరాబాద్:డిసెంబర్ 22 :** అధికారం ఉందని అసెంబ్లీ సాక్షిగా అబద్దాలు చెబితే నిజమవుతాయా అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రుణమాఫీ కాలేదని రైతన్నలు ఇంకా రోడ్డెక్కుతున్నారని చెప్పారు. వందశాతం రుణమాఫీ అయిందని నిరూపిస్తే రాజీనామాకు సిద్దమని శాసనసభ సాక్షిగా సవాల్ విసిరితే స్వీకరించకుండా ప్రభుత్వం తోక ముడిచిందని మండిపడ్డారు. రుణమాఫీ కానీ రైతన్నలకు సర్కార్ ఏం సమాధానం చెబుతుందని నిలదీశారు.రుణమాఫీ జరిగితే రోడ్ల మీదకు వచ్చి ధర్నాలు చేయాల్సిన కర్మ రైతన్నలకు ఎందుకన్నారు. పోరాటాల గడ్డ ఇంద్రవెల్లి, అడవుల తల్లి ఆదిలాబాద్‌కు రా పోదామని సీఎం రేవంత్‌రెడ్డిని ఉద్దేశించి అన్నారు. ధనోరా రోడ్డు మీద కూసున్న రైతుల ముందే మీ మాయల మాఫీ లెక్కలు తేల్చుదామన్నారు. రుణమాఫీ మాయ, రైతుభరోసా రూ.7500, తులం బంగారం, మహిళలకు రూ.2500 , ఆసరా పింఛన్లు రూ.4 వేలు , దివ్యాంగుల ఫించన్లు రూ.6 వేలు అంతా మాయ అంటూ ఎక్స్ వేదికగా ధ్వజమెత్తారు.

## మేము అల్లుఅర్జున్‌కు వ్యతిరేకం కాదు: డిజిపి

**తొలి అక్షరం/హైదరాబాద్:డిసెంబర్ 22 :**మేము హీరో అల్లుఅర్జున్‌కు వ్యతిరేకం కాదని తెలంగాణ డీజీపీ జితేందర్ అన్నారు. ఈ ఘటనలో చట్ట ప్రకారం చర్యలు తీసుకున్నామని ఆయన చెప్పారు. ఆదివారం కరీంనగర్ లోని భరోసా సెంటర్ ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న డీజీపీ జితేందర్.. సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనపై స్పందించారు. థియేటర్ లో తొక్కిసలాట జరగడం దురదృష్టకరమని అన్నారు. ఆయన సినీ హీరో కావొచ్చు.. కానీ, క్షేత్రస్థాయిలో పరిస్థితిని అర్థం చేసుకోవాలన్నారు."సినిమా హీరోలైనా.. బయట పౌరులే.. ఎవరు తప్పు చేసినా చట్ట ప్రకారం చర్యలు తప్పవు.. మాకు ప్రజల భద్రతే ముఖ్యం అని చెప్పారు. పోలీసులు వ్యక్తిగతంగా ఎవరికీ వ్యతిరేకం కాదని.. ప్రజల భద్రత కంటే.. మూవీ ప్రమోషన్స్ ముఖ్యం కాదు" పేర్కొన్నారు.



## రాష్ట్ర అభివృద్ధికి వెన్నెముక సింగరేణి : డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క



**తొలి అక్షరం/హైదరాబాద్:డిసెంబర్ 22 :**

సింగరేణి కాలరీస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా డిప్యూటీ సీఎం, ఇంధనశాఖ మంత్రి భట్టి విక్రమార్క సింగరేణి కార్మికులకు, వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బొగ్గు ఉత్పత్తి ద్వారా రాష్ట్ర, దేశ ఇంధన అవసరాలను తీర్చడంలో సింగరేణి సంస్థ కీలక పాత్ర పోషిస్తూ రాష్ట్రానికి తలమానికంగా నిలుస్తోందన్నారు. రాష్ట్ర అభివృద్ధికి సింగరేణి వెన్నెముకగా నిలుస్తున్న విషయాన్ని ప్రస్తావించారు. తెలంగాణలోని ఆరు జిల్లాల్లో లక్షల మంది ప్రజలకు ప్రత్యక్షంగా, పరోక్షంగా జీవనాధారంగా ఉన్న సింగరేణిని కేవలం బొగ్గు ఉత్పత్తికే పరిమితం చేయకుండా ఇతర రంగాల్లోకి కూడా ప్రవేశించి మరింత విస్తరించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని చెప్పారు. సింగరేణి సంస్థ సుస్థిర భవిష్యత్ కోసం తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, శ్రమశక్తిని చాటుతూ సంస్థను అగ్రగామిగా నిలిపేందుకు ప్రతి ఒక్కరూ పునరంకితమవాలని ఆయన కోరారు.

# రేషన్‌కార్డుల జారీకి రెడీ

**● పెండింగ్ దరఖాస్తులకు త్వరలో మోక్షం ● రేషన్ కార్డుల కోసం దాదాపు 4.5 లక్షల మంది దరఖాస్తు ● సంక్రాంతి తర్వాత కొత్త కార్డుల జారీకి ప్రభుత్వం కసరత్తు ● ఈ నెలాఖరులోగా కొత్త కార్డుల అర్హతలు..మార్గదర్శకాలు ● ఎలక్ట్రానిక్ చిప్‌తో కొత్త రేషన్ కార్డులు జారీ ● సంక్రాంతి తర్వాత కొత్త రేషన్ కార్డులు : పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి**




**తొలి అక్షరం/హైదరాబాద్:డిసెంబర్ 22 :** తెలంగాణలో రేషన్‌కార్డుల దరఖాస్తులకు త్వరలో మోక్షం లభించనుంది. సంక్రాంతి తర్వాత కొత్త కార్డులను జారీ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. అత్యాధునిక సాంకేతికతో కూడిన ఎలక్టానిక్ చిప్‌తో కూడిన రేషన్ కార్డులను అర్హులకు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నెలాఖరులోగా కొత్త కార్డుల అర్హతలు, మార్గదర్శకాలు ప్రకటించాలని భావిస్తోంది. సంక్షేమ పథకాలకు రేషన్ కార్డు లింక్ ఉండటంతో కార్డుల మంజూరులో ప్రభుత్వం ఫిర్యాదులకు అవకాశం లేకుండా వ్యవహరించాలని సిద్ధమైంది.తెలంగాణ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డుల మంజూరు పై కసరత్తు వేగవంతం చేసింది. అత్యాధునిక సాంకేతికతో కూడిన రేషన్ కార్డులను అర్హులకు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. గత ప్రభుత్వ హాయంలో రెండున్నరేళ్ల క్రితం అప్పుడు దరఖాస్తులను ఆహ్వానించి లబ్దిదారులకు నాటి ప్రభుత్వం రేషన్ కార్డులు మంజూరు చేసింది. ఆ తరువాత తిరిగి అర్హత ఉన్న వారు కొత్త కార్డుల కోసం నిరీక్షిస్తున్నా ఇప్పటి వరకు మంజూరు కాలేదు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు మంజూరుకు నిర్ణయించింది. ఈ మేరకు అర్హుల ఖరారు పైన కీలక నిర్ణయం తీసుకుంది.గ్రేటర్ పరిధిలో రేషన్ కార్డుల దరఖాస్తులు కొన్ని నెలలుగా పెండింగులో ఉన్నాయి. క్షేత్రస్థాయి పరిశీలన తరువాత వారిలో ఎంత మందికి కార్డులు దక్కుతాయన్నది స్పష్టత వస్తుందని అంటున్నారు. సుమారు రెండున్నరేళ్ల కిందట రాష్ట్ర ప్రభుత్వం దరఖాస్తులను ఆహ్వానించి అర్హులకు కార్డులను జారీ చేసింది. ఆ తర్వాత నుంచి కార్డులు జారీ చేసిన దాఖలాలు లేవు. గతంలో కార్డుల జారీ ప్రక్రియ తరచుగా జరిగేది. రాష్ట్ర ప్రభుత్వం కార్డుల జారీ ప్రక్రియను ఏకీకృతం చేసింది. దీంతో ఎప్పటికప్పుడు కాకుండా ప్రభుత్వం నిర్ణయం మేరకు కార్డులు జారీ చేస్తోంది.**అధికశాతం హైదరాబాద్‌లోనే :** రేషన్ కార్డుల కోసం సుమారు 4.5 లక్షల దరఖాస్తులు పెండింగులో ఉన్నట్లు అధికారుల అంచనాలు వేస్తున్నారు. అధిక శాతం హైదరాబాద్ జిల్లా పరిధిలోనే ఉన్నట్లు చెబుతున్నారు. కొత్తగా జారీ చేసే కార్డులో ఎలక్ట్రానిక్ చిప్‌ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఇప్పటికే సూత్రప్రాయంగా నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఆ చిప్‌లో కార్డుదారుడి కుటుంబ సభ్యుల సంఖ్య, చిరునామా తదితర సమాచారం ఉంటుందని అధికారులు చెబుతున్నారు. గ్రేటర్‌లోని మూడు జిల్లాల్లో ప్రస్తుతం సుమారు 17.21 లక్షల కార్డులు ఉన్నాయి. పెండింగులో ఉన్న దరఖాస్తుల్లో లక్షన్నర నుంచి రెండు లక్షల వరకు అర్హులు ఉండే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.ఎలక్ట్రానిక్ చిప్‌తో కొత్త రేషన్ కార్డులు : తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే కొత్త రేషన్ కార్డుల పైన ప్రభుత్వం తమ నిర్ణయం వెల్లడించింది. సంక్రాంతి తరువాత కొత్త కార్డులు మంజూరు చేస్తామని స్పష్టం చేసింది. ఇదే సమయంలో అర్హతల ఖరారు పైన తుది కసరత్తు జరుగుతోంది. రేషన్ కార్డుల్లో వినూత్నంగా ఎలక్ట్రానిక్ చిప్స్ తో అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి కొత్త కార్డులను మంజూరు చేయనుంది. రాష్ట్ర ప్రభుత్వం కార్డుల జారీ ప్రక్రియను ఏకీకృతం చేసింది. దీంతో ఎప్పటికప్పుడు కాకుండా ప్రభుత్వం నిర్ణయం మేరకు కార్డులు జారీ చేస్తోంది. రేషన్ కార్డుల కోసం దాదాపు 4.5 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నట్లు తెలుస్తోంది. ఇక, ప్రభుత్వం ఇప్పటికే చేసిన ప్రకటనకు అనుగుణంగా కొత్తగా జారీ చేసే రేషన్ కార్డుల్లో ఎలక్ట్రానిక్ చిప్‌ను ఏర్పాటు చేయనుంది. దీని ద్వారా ఆ చిప్‌లో కార్డుదారుడి కుటుంబ సభ్యుల సంఖ్య తో పాటుగా చిరునామా తదితర సమాచారం ఉండనుంది. అధికంగా గ్రేటర్‌లోని మూడు జిల్లాల్లో ప్రస్తుతం సుమారు 17.21 లక్షల కార్డులు ఉన్నట్లు అధికారుల సమాచారం. ప్రస్తుతం హైదరాబాద్‌లో 6,36,617, రంగారెడ్డిలో 55,97,78, మేడ్చల్-మల్కాజ్‌గిరిలో 52,33,39లో కార్డులు ఉన్నాయి. నిలిచిపోయిన రేషన్‌కార్డుల జారీ : ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటైన తర్వాత అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం 2018 వరకు రేషన్ కార్డులను జారీ చేసింది. 2018 డిసెంబర్‌లో జరిగిన ముందస్తు అసెంబ్లీ ఎన్నికల అనంతరం మళ్లీ అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ పార్టీ రేషన్ కార్డుల జారీ ప్రక్రియను నిలిపివేసింది. కార్డుల కోసం అనేకమంది దరఖాస్తు చేసుకోగా వాటిని 2022లో పరిశీలించి అందులో అర్హులైన వారికి కొత్త కార్డులను జారీ చేశారు. ఆ తరువాత వెబ్‌సైట్‌ను మూసివేసిన ప్రభుత్వం మళ్లీ రేషన్‌కార్డులు ఇవ్వలేదు. గత ఎన్నికల సమయంలో ఆరు గ్యారంటీ పథకాలతో పాటు కొత్త రేషన్ కార్డులను జారీ చేస్తామని కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. 2023 డిసెంబరు 9వ తేదీ నుంచి ఆరు గ్యారంటీల్లో భాగంగా మహాలక్ష్మి పథకంతో ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, చేయూత పథకంతో రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద రూ.5 లక్షల నుంచి 10 లక్షలకు వైద్య చికిత్సలు అందించే కార్యక్రమాన్ని ప్రారంభించారు. పలు పథకాలు అమలు చేసేందుకు ప్రజాపాలన గ్రామ, వార్డు సభల్లో ఐదు గ్యారంటీ పథకాలు వర్తింపచేసేందుకు స్వీకరించిన దరఖాస్తులతోపాటు కొత్త రేషన్ కార్డుల కోసం అధికారులు దరఖాస్తులను స్వీకరించారు. వీటితోపాటు రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్నారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయినా రేషన్ కార్డుల జారీకి మోక్షం కలగలేదు.బియ్యం అక్రమ రవాణాను అరికట్టేందుకు నిఘా : బియ్యం అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రభుత్వం నిఘా పెంచనుంది. ప్రస్తుతం రేషన్ దుకాణాల్లో దొడ్డు బియ్యం ప్రభుత్వం అందిస్తోంది అయితే చాలా మంది వీటిని తినకుండా బయట మార్కెట్లో విక్రయిస్తున్నారు. కొంతమంది ఈ బియ్యాన్ని తక్కువ ధరకు సేకరించి అధిక ధరకు ఇతరులకు విక్రయిస్తున్నారు. దీంతో ప్రభుత్వం పేదల కోసం అందించే బియ్యాన్ని అక్రమంగా రవాణా చేస్తున్నారు. ఈనేపథ్యంలో పేదలందరూ తినేందుకు వీలుగా సన్నబియ్యాన్ని పంపిణీ చేస్తే ఈ పరిస్థితి ఉండదని ప్రభుత్వం భావిస్తోంది. ఎన్నికల సమయంలోనే తాము అధికారంలోకి వస్తే సన్నబియ్యం పంపిణీ చేస్తామని హామీ ఇచ్చింది. ఇప్పుడు హామీ అమలు చేసేందుకు వేగంగా ఏర్పాట్లు చేస్తోంది.**సంక్రాంతి తర్వాత కొత్త రేషన్ కార్డులు : పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి** సంక్రాంతి తర్వాత కొత్త రేషన్ కార్డులు అందచేస్తామని పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇప్పటికే స్పష్టం చేశారు. కొత్తగా దాదాపు 36 లక్షల మందికి రేషన్‌కార్డులను ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తున్నట్లు వెల్లడించారు. కార్డుల జారీకి కేబినెట్ సబ్ కమిటీ సూచనలను పరిగణలోకి తీసు కుంటున్నామని చెప్పారు.రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్నబియ్యం అందించే ఏర్పాట్లు జరుగుతున్నాయని, ప్రస్తుతం లబ్దిదారులకు అందిస్తున్న ఆరు కిలోల బియ్యంతోపాటు సన్నబియ్యం కూడా అందించాలని నిర్ణయించినట్లు వివరించారు. రాష్ట్రంలో లక్షలాది మంది కొత్త రేషన్ కార్డుల కోసం చాలా ఏళ్లుగా ఎదురుచూస్తున్నారని, పజాపాలన కార్యక్రమంలో దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను పరిశీలించి త్వరలోనే కొత్త రేషన్ కార్డుల జారీకి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. 36 లక్షల కార్డులు ఇచ్చే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తోందని, అర్హత ఉన్నవారిని గుర్తించి వారికి మాత్రమే కార్డులు మంజూరు చేస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

## సినీ ఇండస్ట్రీని దెబ్బతీసే కుట్ర.. అసెంబ్లీలో ఓవైసితో ప్రశ్న అడిగించి మరీ..



**తొలి అక్షరం/హైదరాబాద్:డిసెంబర్ 22 :** అల్లు అర్జున్ పై అసెంబ్లీ వేదికగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేశారని కేంద్ర మంత్రి బండి సంజయ్ మండిపడ్డారు. సినిమా ఇండస్ట్రీపై పగబట్టినట్లు సిఎం రేవంత్ వ్యవహారం ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్లాన్ ప్రకారమే.. అసెంబ్లీలో ఎంఐఎం సభ్యుడు అక్బరుద్దీన్ తో ప్రశ్న అడిగించి.. అల్లు అర్జున్ వ్యక్తిత్వాన్ని హననం చేసేలా రేవంత్ రెడ్డి కామెంట్స్ చేశారని విమర్శించారు."థియేటర్ వద్ద తొక్కిసలాట ఘటనలో మహిళ మృతి చెందడం బాధాకరం. దాన్ని అందరూ ఖండించారు. బాధిత కుటుంబానికి అందరూ బాసటగా నిలిచారు. గాయపడిన బాలుడు శ్రీతేజ్ త్వరగా కోలుకోవాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటున్నారు. నేరుగా సంబంధం లేకపోయినా అల్లుఅర్జున్ అరెస్టు చేసి.. హైకోర్టు బెయిల్ ఇచ్చినా విడుదల చేయకుండా కక్ష్య పూరితంగా ఒకరోజు జైలులో ఉంచారు. సద్దమనిగిన వివాదాన్ని.. అసెంబ్లీలో అక్బరుద్దీన్ తో ప్రశ్న అడిగించి.. మళ్లీ సమస్య సృష్టించారా" అని ఫైరయ్యారు. "రాష్ట్రంలో కలుషిత ఆహారం తిని విద్యార్థులు చనిపోతే.. వారి కుటుంబాలను సిఎం రేవంత్ రెడ్డి ఎందుకు పరామర్శించలేదు. వారి మరణాలకు కారణం మీరు కాదా?.. మీకో న్యాయం.. ఇతరులకో న్యాయమా?" అని ప్రభుత్వాన్ని బండి సంజయ్ ప్రశ్నించారు.


## శ్రీతేజను చిరంజీవి ఎందుకు పరామర్శించట్లేదు.. సినిమా వాళ్లకు మానవత్వం లేదా:వెంకట్ రెడ్డి



**తొలి అక్షరం/హైదరాబాద్:డిసెంబర్ 22 :** సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటన వివాదం మళ్లీ ముదురుతోంది. ఈ ఘటనపై అసెంబ్లీలో సిఎం రేవంత్ మాట్లాడుతూ.. అల్లుఅర్జున్, సినీ ప్రముఖులపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. దీంతో అల్లుఅర్జున్ ప్రెస్ మీట్ పెట్టి తనపై అసత్య ప్రచారం చేస్తున్నారని క్లారిటి ఇచ్చే ప్రయత్నం చేశారు. దీంతో ముగిసిందనుకున్న వివాదం మళ్ళీ రాజుకుంది.అయితే, అల్లు అర్జున్ వ్యాఖ్యలు సిఎం రేవంత్ రెడ్డిని అగౌరపర్చే విధంగా ఉన్నాయని.. తన మాటలను వెనక్కి తీసుకోవాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. సినీ ఇండస్ట్రీ వాళ్లు.. గాయపడిన బాలుడిని ఎందుకు పరామర్శించడంలేదని మండిపడ్డారు. హాస్పిటల్లో ఉన్న శ్రీతేజను చిరంజీవి ఎందుకు పరామర్శించట్లేదని.. సినిమా వాళ్ళు మొత్తం ఇలాగే మానవత్వం లేకుండా ఉంటారా? అని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మండిపడ్డారు.

## ఇలాంటి ఘటనలను ఎవరూ ప్రోత్సహించకూడదు : అల్లు అరవింద్

**తొలి అక్షరం/హైదరాబాద్:డిసెంబర్ 22 :** సినీ నటుడు అల్లు అర్జున్ ఇంటి వద్ద ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఓయూ జేఏసీకి చెందిన పలువురు నాయకులు విధ్వంసం సృష్టించారు. ఇంటి ప్రహరీ గోడ దూకి.. ఇంటి లోపలికి చొచ్చుకు వెళ్లేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో ఇంటి ఆవరణలో ఉన్న పూలకుండీలను ధ్వంసం చేశారు. రేవతి మృతికి కారణం అల్లు అర్జున్ అంటూ నినదించారు. ఆ తర్వాత సమాచారం అందుకున్న పోలీసులు సదరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని.. స్టేషన్‌కు తరలించారు. సదరు వ్యక్తులపై కేసు నమోదు చేశారు. ఈ క్రమంలో అల్లు అరవింద్ మీడియాతో మాట్లాడారు. ఇవాళ మా ఇంటి ముందు జరిగిన ఘటన అందరూ చూశారన్నారు. తాము సంయమనం పాటించాల్సిన సమయమని.. అందుకే అదే పాటిస్తున్నామన్నారు. ఇంటికి జూబ్లీహిల్స్ పోలీసులు వచ్చారని.. దాడి ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారన్నారు. ఎవరైనా గొడవ చేయడానికి వస్తే పోలీసులు తీసుకెళ్లడానికి సిద్ధంగానే ఉన్నారని తెలిపారు. ఎవరూ ఇలాంటి దుశ్చర్యలను ప్రేరేపించకూడదని.. ఇలాంటి ఘటన ఎవరికీ జరుగకూడదన్నారు. తొందరపడి ఎలాంటి చర్యలకు దిగొద్దని.. దయచేసి అర్థం చేసుకోవాలంటూ ఆయన విజ్ఞప్తి చేశారు.



## తెలంగాణ అస్థిత్వాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం దెబ్బతీస్తోంది : ఎమ్మెల్సీ కవిత



**తొలి అక్షరం/హైదరాబాద్:డిసెంబర్ 22 :** తెలంగాణ అస్థిత్వాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం దెబ్బతీస్తోందని.. ఈ చర్యను యావత్ తెలంగాణ సమాజం కలిసికట్టుగా అడ్డుకోవాల్సిన అవసరం ఉందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. తెలంగాణ తల్లి నుంచి బతుకమ్మను దూరం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి.. తెలంగాణ మహిళలను, పండుగలను అవమానించారని ధ్వజమెత్తారు. తెలంగాణ తల్లి అందరి అమ్మ వంటిదని.. ఆ తల్లిని కాపాడుకుందామని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్, తెలంగాణ జాగృతి ఎన్నారై విభాగాల ఆధ్వర్యంలో జరిగిన ఈ ఆన్‌లైన్ సమావేశంలో వివిధ దేశాల్లో నివసిస్తున్న తెలంగాణ వాసులతో ఎమ్మెల్సీ కవిత మాట్లాడారు. ఈ సమావేశానికి బీఆర్ఎస్ ఎన్నారై విభాగం మహేశ్ బిగాల సమన్వయకర్తగా వ్యవహరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో ఎన్నారైలు పోషించిన పాత్రను మరవలేమన్నారు. ఉద్యమ సమయంలో ఎన్నో అవహేళనలకు గురైనా కూడా తెలంగాణ తల్లి మనతో స్ఫూర్తిని నింపిందని పేర్కొన్నారు. తెలంగాణ తల్లికి ఉద్యమ కారులు, కవులు, కళాకారులు కలిసి రూపం ఇచ్చారని, అలాంటి తల్లి రూపాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం మార్చడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. జొన్నలు, మక్కలు విదేశాల్లో కూడా పండుతాయని, అలాంటప్పుడు అవి తెలంగాణకు మాత్రమే ప్రత్యేకమంటూ ప్రభుత్వం చెప్పడం సరికాదని సూచించారు. విగ్రహం మార్చడం విషయంలోనూ ప్రభుత్వం గోప్యత పాటించిందని, ప్రజల ఆమోదం ఉన్నట్లయితే గోప్యత ఎందుకు పాటించినట్లని ప్రశ్నించారు.ఉద్యమ తెలంగాణ తల్లి కోసం మరొక పోరాటం చేయాల్సిన పరిస్థితి వచ్చిందని తెలిపారు. ఉద్యమ తెలంగాణ తల్లిపై ప్రేమతో విగ్రహ ప్రతిష్టాపన కోసం అనేక గ్రామాల నుంచి విజ్ఞప్తులు వస్తున్నాయని వెల్లడించారు. కొత్త తెలంగాణ తల్లికి గెజిట్ జారీ చేసి ప్రజల మనోభావాలను దెబ్బతీశారని చెప్పారు. భారత మాత, అంబేద్కర్, గాంధీ విగ్రహాలకు కూడా గెజిట్ ఉందా? అని ప్రశ్నించారు. ఈ సందర్భంగా పలువురు ఎన్నారైలు మాట్లాడుతూ బతుకమ్మకు పండుగకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు రావడానికి ఎమ్మెల్సీ కవిత ఎంతగానో కృషి చేశారని పేర్కొన్నారు. తెలంగాణ అస్థిత్వంపై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న దాడిని తిప్పికొట్టడంలో తాము కూడా భాగస్వాములవుతామని ప్రకటించారు.ప్రపంచవ్యాప్తంగా వివిధ వేదికపై కాంగ్రెస్ ప్రభుత్వం తీరును ఎండగుతామని, మన సంస్కృతిని, సాంప్రదాయాలను కాపాడుకోవడం కోసం కృషి చేస్తామన్నారు. ఉద్యమ తెలంగాణ తల్లిని రక్షించుకునే క్రమంలో తమ వంతు సాయం చేస్తామని స్పష్టం చేశారు. సమావేశంలో ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ అనిల్ కూర్మాచలం, జాగృతి రాష్ట్ర నాయకులు నవీన్ ఆచారి, వివిధ దేశాల బీఆర్ఎస్, జాగృతి నాయకులు జ్యోతి ముద్దం, నవీన్ రెడ్డి, నాగెందర్ రెడ్డి, సుమన్ బల్మూరి, నాగరాజు గుర్రాల, కల్యాణ్ కాసుగంటి, నందిని, అనిల్ శ్రీకర్, శేఖర్, కిశోర్, ప్రభాకర్, సంపత్, రవి దన్నపునేని, హరి ప్రసాద్, శ్వేత, ఆదర్శ, సుకృతి, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.



## సంధ్య థియేటర్ తొక్కిసలాట.. బౌన్సర్లకు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చిన సీపీ సీవీ ఆనంద్

**తొలి అక్షరం/హైదరాబాద్:డిసెంబర్ 22 :** సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనపై దర్యాప్తు కొనసాగుతోందని సీపీ సీవీ ఆనంద్ తెలిపారు. న్యాయపరమైన సలహాలు తీసుకుని ముందుకెళ్తామని ఆయన స్పష్టం చేశారు. హైదరాబాద్ కమిషనరేట్ వార్షిక మీడియా సమావేశంలో సీవీ ఆనంద్ మాట్లాడుతూ.. ఘటన సమయంలో అల్లు అర్జున్ వద్దకు వెళ్లేందుకు ఎస్‌హెచ్‌వో కూడా తీవ్రంగా కష్టపడాల్సి వచ్చిందని తెలిపారు.అల్లు అర్జున్ వచ్చేందుకు థియేటర్ వాళ్లు దరఖాస్తు చేస్తే తిరస్కరించామని సీపీ సీవీ ఆనంద్ తెలిపారు. థియేటర్ వాళ్లు అల్లు అర్జున్‌కు విషయం చెప్పారో.. లేదో తమకు తెలియదని అన్నారు. సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనపై మాట్లాడిన అనంతరం బౌన్సర్ల సప్లై ఏజెన్సీలకు హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. బౌన్సర్లు ఇకపై పోలీసులను ముట్టుకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. పోలీసుల పట్ల అనుచితంగా ప్రవర్తిస్తే.. ఊరుకునేది లేదని అన్నారు. బౌన్సర్ల ప్రవర్తనకు సప్లై ఏజెన్సీలదే పూర్తి బాధ్యత అని స్పష్టం చేశారు. ప్రజల ఇబ్బంది గురించి ఆలోచించే బాధ్యత వీఐపీలదే అని పేర్కొన్నారు.అల్లు అర్జున్ మేనేజర్ సంతోష్ వద్దకు వెళ్లి తొక్కిసలాట విషయం చెప్పామని ఏసీపీ రమేశ్ కుమార్ తెలిపారు. ఒక బాలుడు పరిస్థితి విషమంగా ఉందని.. ఇక్కడి నుంచి వెళ్లిపోవాలని సూచించామని పేర్కొన్నారు. మేనేజర్ మమ్మల్ని అల్లు అర్జున్ వద్దకు వెళ్లనీయలేదని చెప్పారు. అతి కష్టం మీద వారిని నెట్టుకుంటూ వెళ్లి అల్లు అర్జున్‌కు విషయం చెప్పామని అన్నారు. కానీ సినిమా చూసిన తర్వాతే అక్కడి నుంచి వెళ్తామని చెప్పారని అన్నారు. 10 నిమిషాలు చూసిన తర్వాత డీసీపీ ఆదేశాల మేరకు అల్లు అర్జున్‌ను బయటకు తీసుకొచ్చామని వివరించారు.

# గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించేందుకే సీఎం కప్ పోటీలు

● ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు





తొలి అక్షరం/గణపురం: గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించేందుకే సీఎం కప్ పోటీలు నిర్వహిస్తున్నామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఆదివారం భూపాలపల్లి క్రిష్ణకాలనీ లోని అంబేద్కర్ స్టేడియంలో జిల్లా యువజన, క్రీడా శాఖ వారి ఆధ్వర్యంలో గత కొన్ని రోజులుగా నిర్వహిస్తున్న క్రీడా పోటీల ముగింపు ఉత్సవాలు జరగగా, ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గతంలో క్రీడల పట్ల అంతగా ఆసక్తి చూపని వారు సైతం సీఎం రేవంత్ రెడ్డి క్రీడారంగానికి ఇస్తున్న ప్రోత్సహం వల్ల రాష్ట్రవ్యాప్తంగా ఆసక్తి చూపుతున్నారన్నారు. ప్రతీ జిల్లా కేంద్రంలో, నియోజకవర్గ కేంద్రాల్లో స్టేడియాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. క్రీడల్లో రాణించి పతకాలు సాధించిన వారికి ప్రభుత్వ ఉద్యోగ నియామకాల్లో రెండు శాతం రిజర్వేషన్ వెసులు బాటు ఉంటుందని, తద్వారా ప్రభుత్వ కొలువులు కూడా పొందవచ్చన్నారు. జిల్లా స్థాయి పోటీలలో పాల్గొని విజేతలుగా నిలిచిన క్రీడాకారుల జట్లకు ఎమ్మెల్యే చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.

# సిపిఐ 100 వసంతాల ఉత్సవాలను జిల్లాలో ఘనంగా నిర్వహించాలి

● షాద్నగర్ నియోజకవర్గంలో పోస్టర్ విడుదల చేసిన నాయకులు ● సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య



తొలి అక్షరం/షాద్ నగర్, డిసెంబర్22: భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 100 వసంతాల ఉత్సవాలను జిల్లాలో ఘనంగా నిర్వహించాలని దానికి సంబంధించిన పోస్టర్ విడుదల కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమకుల జంగయ్య పిలుపునిచ్చారు.ఆదివారం నాడు షాద్ నగర్ పట్టణ కేంద్రంలోని కేశంపేట రోడ్డులో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎం శ్రీను ఆధ్వర్యంలో విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఐ 100 సంవత్సరాల చరిత్ర దానికి సంబంధించిన పోస్టర్స్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా జంగయ్య మాట్లాడుతూ భారత దేశంలో 1925 డిసెంబర్ 26న కాన్పూర్ నగరంలో ఏర్పడింది 2024 డిసెంబర్ 26 తో 99 సంవత్సరాలు పూర్తి చేసుకుని 100 వసంతాలలోకి అడుగుపెడుతున్న కమ్యూనిస్టు పార్టీ చరిత్రను ప్రజలకు వివరించడానికి ప్రతి సిపిఐ కార్యకర్త ప్రచారం నిర్వహించాలని ఆయన తెలిపారు. జిల్లాలో చేవెళ్ల మరియు ఎల్బీనగర్ ప్రాంతాలలో భారీ బహిరంగ సభలో ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. వీటితోపాటు జిల్లాలోని అన్ని మండల కేంద్రాలలో సభలు, ప్రదర్శనలు నిర్వహించాలని ఆయన పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. భూమి బుక్తి విముక్తికై జరిగిన పోరాటం తెలంగాణ సాయుధ రైతంగ పోరాటం మరియు తెలంగాణ మలిదశ ఉద్యమంలో సిపిఐ పార్టీ పోరాటం మరువ లేనిదే అని ఆయన గుర్తు చేశారుపోస్టర్ విడుదల కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు సిపిఐ జిల్లా సమితి సభ్యులు కే చందు యాదవ్ ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు పవన్ చౌహాన్ సిపిఐ మండల కార్యదర్శి లింగం నాయక్ ఏఐటీయూసీ నాయకుడు చంద్రబాబు కిషన్ బికేఎంయు జిల్లా నాయకుడు రమేష్ సిపిఐ నియోజకవర్గ నాయకుడు రాజు శంకర్ సురేష్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక శక్తి గొప్పతనాన్ని గ్రహించాలి

● జానంపేట గుండుకేరి హనుమాన్, శివాలయం దేవాలయాల నిర్మాణానికి సహకరిద్దాం ● షాద్ నగర్ పట్టణ యువ నాయకులు "శీలం శ్రీను, శీలం శ్రీకాంత్ బ్రదర్స్" ఔదార్యం ● ఆలయ నిర్మాణానికి రూ. 77,777/- వేల విరాళం

తొలి అక్షరం/షాద్ నగర్, డిసెంబర్22: ఆధ్యాత్మికత అంటే ఏదైనా ప్రత్యేక సాధన కాదనీ ఇది ఒక నిర్దిష్ట మార్గం అనీ అక్కడికి చేరుకోవడానికి, చేయవలసినవి చాలా ఉన్నాయని అందులో ఆధ్యాత్మిక చింతన ఒకటని షాద్ నగర్ పట్టణ యువ నాయకులు శీలం శ్రీను, శీలం శ్రీకాంత్ బ్రదర్స్ వారి భక్తిని చాటుకున్నారు. జానంపేట గ్రామం, గుండుకేరిలో హనుమాన్ మరియు శివాలయం నిర్మిస్తున్న దేవాలయాల పునర్నిర్మాణానికి శీలం శ్రీను, శీలం శ్రీకాంత్ బ్రదర్స్ 77,777/- రూపాయల విరాళాన్ని ఆలయ అభివృద్ధి కమిటీ పెద్దలకు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. శరీరం, మనస్సు, భావోద్వేగాలు మరియు శక్తులను ఒక నిర్దిష్ట స్థాయి పరిపక్వతకు పెంపొందించుకుంటే, మీలో ఇంకేదో వికసిస్తుంది - అదే ఆధ్యాత్మికత అని అన్నారు. మీ హేతువు అపరిపక్వంగా ఉన్నప్పుడు, అది ప్రతిదానిని అనుమానిస్తుందని, మీ హేతుబద్ధత పరిపక్వం చెందినప్పుడు, అది ప్రతిదీ పూర్తిగా భిన్నమైన కాంతిలో చూస్తుందని వారు పేర్కొన్నారు. ఈ సృష్టిలో ఆధ్యాత్మికతకు ఉన్న శక్తి మరొకటి లేదని అన్నారు. ఎంతో భక్తిశ్రద్ధలతో స్థానిక కమిటీ నాయకులు తదితరులు ఆలయ నిర్మాణానికి పూనుకోవడం అభినందనీయమని కొనియాడారు. ప్రతి ఒక్కరూ ఆలయ నిర్మాణానికి తమ వంతు సాయం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు శీలం యాదయ్య, గుండు అశోక్, శీలం నర్సిములు, గుండు శివరాములు, కుర్వ మల్లేష్, సాకలి శేఖర్, సాకలి నర్సింహా, గుండు కుమార్, గుండు నవీన్, చెంద్రయ్య, మహేందర్, సాయి మరియు కాలనీ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.



# తెగిన చెరువు కట్టలకు,కాలువులకు మరమ్మతులు చేపట్టాలి..

● సిపిఎం మండల కార్యదర్శి ఇస్సంపెల్లి సైదులు..




తొలి అక్షరం/నెల్లికుదురు,డిసెంబర్ 22: తుఫాను ప్రభావంతో ఎస్ ఆర్ ఎస్ పి కాలువలు,తెగి పోయినచెరువు కట్టలను తక్షణమే మరమ్మతులు చేపట్టాలని సిపిఎం మండల కార్యదర్శి ఇసంపేల్లి సైదులు డిమాండ్ చేశారు.ఆదివారం మండల కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో సైదులు మాట్లాడుతూ,నెల్లికుదురు ఇనుగుర్తి మండల పరిధిలోని గ్రామాలలో వేలాది ఎకరాలకు నీరుఅందించడం డీపీఎం 48 నుండి ఎస్సారెస్పీ సుమారుగా 23 కిలోమీటర్లు 10 ఆర్ వన్ కాలువలు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మర్రికుంట తండా వద్ద ఎస్సారెస్పీ కాలువలు ధ్వంసం అయింనందున, దానివల్ల సాగునీరు అందించడం సాధ్యం కాదని,మండలంలో ఎర్రబెల్లిగూడెం శివారులో ఎస్సారెస్పీ కెనాల్ కాలువ నిర్మాణం మధ్యలోనే ఆగిపోవడం జరిగింద ని,అదేవిధంగా మదనతుర్తి గ్రామానికి రావలసిన కాలువ పూర్తిగా ధ్వంసం కావడం వల్ల ఆ గ్రామ రైతులకు చెరువులలో నీరు రాక ఇబ్బందులు పడే అవకాశం ఉందని,మునిగల వేడు పంతులు తండా నుంచి వచ్చిన కెనాలికాలువ ద్వారా మునిగలవేడు మామిడికుంటకు కాలువను ఏర్పాటు చేసి నీరు అందించాలని ఈసందర్భంగా. ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలో కెనాలి కాలువలలో చెట్లు అధికంగా మొలసి ఇబ్బందిగా ఉందని కాలువలకు మరమ్మతులు చేసి ఎస్సారెస్పీ నీళ్లు వదలాలని రైతులకు యాసంగి పంటలకు నీరు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్ర మంలో రైతు సంఘం మండల కార్యదర్శి భూక్య బిక్షపతి మంగ్య నర్సయ్య యాకన్న తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాస్థాయి సైక్లింగ్‌లో గోల్డ్ మోడల్ అందుకున్న పసునూటి అభిరామ్

తొలి అక్షరం/గణపురం: సీఎం కప్ 2024లో భాగంగా నిర్వహించిన జిల్లా స్థాయి సైక్లింగ్ పోటీలో మండల కేంద్రానికి చెందిన పసునూటి అభిరామ్ గోల్డ్ ప్రైస్ అందుకున్నాడు. ఆదివారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో జిల్లా క్రీడల శాఖ అధికారి సిహెచ్ రఘు ఆధ్వర్యంలో బహుమతుల ప్రధానం ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గోల్డ్ ప్రైస్ అందుకున్న పసునూటి అభిరామ్ కు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు గోల్డ్ మెడల్ అందజేసి అభినందించారు. రానున్న రోజుల్లో మరెన్నో బహుమతులు గెలుపొంది మండలానికి పేరు తీసుకురావాలని కొనియాడారు.

# వేద గణిత పోటీలలో శ్రీ నారాయణ హై స్కూల్ విద్యార్థుల ప్రతిభ




తొలి అక్షరం/గణపురం: వరంగల్ జిల్లాలోని పరకాలలో జరిగిన జోనల్ స్థాయి అబాకస్, వేద గణిత పోటీలలో ఆదివారం శ్రీ నారాయణ హైస్కూల్ విద్యార్థులు పాల్గొని ప్రతిభను కనబరిచి ర్యాంకులను సాధించారు. వేద గణిత పోటీలో టి. యోగశ్రీ ద్వితీయ ర్యాంకు, జూనియర్ లెవల్-1లో ఎ.హంసిక ప్రథమ ర్యాంకు, అబాకస్ పోటీల్లో సీనియర్ లెవల్-4లో సిహెచ్.అక్షయ ద్వితీయ ర్యాంకు సాధించారు. విజేతలకు నిర్వాహకులు ప్రమోద్ బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ ఎన్ రవి, కరస్పాండెంట్ ఎ భానుచందర్, ప్రిన్సిపాల్ ఎ స్రవంతి, ఉపాధ్యాయులు శిరీష, రమ, ప్రశాంత్ ఉన్నారు.

# పెద్ద వంగర ప్రెస్‌క్లబ్ రద్దు

- త్వరలో నూతన కమిటీ ఎన్నిక



తొలి అక్షరం/పెద్దవంగర డిసెంబర్ 22: మండల కేంద్రంలో జరిగిన పెద్దవంగర ప్రెస్ క్లబ్ సమావేశంలో మండలం లోని జర్నలిస్ట్ సభ్యులందరూ పాల్గొని ప్రెస్ క్లబ్ అధ్యక్ష పదవులుల తో పాటు కమిటీని రద్దు చేయడం జరిగింది మరల నూతన కమిటీని త్వరలో నిర్ణయించుటకు అంగీకారం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల రిపోర్టర్లు బుచ్చయ్య. గుల్లపల్లి సదానందం. బాలాజీ. తెలుగు ప్రభ కుమ్మరి రామ్మూర్తి. కందుల శ్రీశైలం. ఓరుగంటి సైదులు. రాయరపు రాజు. తులసి వేణు. జాటోత్ సుధాకర్. కుతాటి రమేష్. రాజశేఖర్. యాకయ్య. మల్లేష్. తదితరులు పాల్గొన్నారు.

# విద్యాశాఖలో విలీనం చేయాలి..!

**● సమగ్ర శిక్ష ఉద్యోగులకు సంఘీభావం ప్రకటించిన టిపిటి ఎఫ్ నెల్లికుదురు మండల శాఖ ● ఎస్ఎస్ఎ ఉద్యోగులకు పనికి తగిన వేతనం అందించాలి**









**తొలి అక్షరం/నెల్లికుదురు,(మహబూబాబాద్)డిసెంబర్ 22:**సమగ్ర శిక్ష ఉద్యోగులందరి ని విద్యాశాఖలో విలీనం చేయాలని టి పి టి ఎఫ్ నెల్లికుదురు మండల శాఖ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.ఆదివారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో 16 రోజులుగా తమ న్యాయమైన డిమాండ్స్ నెరవేర్చాలని కోరుతూ నిరవధిక సమ్మె చేస్తున్న ఎస్ ఎస్ ఎ ఉద్యోగులకు టి పి టి ఎఫ్ నెల్లికుదురుమండల శాఖ సంఘీ భావంతెల్పింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు వై. యాకయ్య మాట్లాడుతూ ఎస్ఎస్ ఏ ఉద్యోగులకు పనికి తగిన వేతనం చెల్లించాలని, వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు.

**ఎస్ఎస్ఏ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ లను పరిష్కరించాలి: జిల్లా కార్యదర్శి సంగ శ్రీనివాస్..** ఎస్ ఎస్ ఏ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని టి పి టి ఎఫ్ జిల్లా కార్యదర్శి సంగ శ్రీనివాస్ ప్రభుత్వాన్ని కోరారు.సమ్మె చేస్తున్న ఎస్ ఎస్ ఏ ఉద్యోగులను విద్యాశాఖ ఉద్యోగులుగా గుర్తించి రెగ్యులర్ చేయాలని, వారికి హెల్త్ కార్డులు మంజూరు చేయాలని, వారు చేస్తున్న సమ్మెను విరమింప చేసేలా ప్రభుత్వం చొరవ చూపాలని డిమాండ్ చేస్తూ వారి సమ్మెకు మండల శాఖ తరపున సంపూర్ణ మద్దతు ప్రకటించారు. అనంతరం రాష్ట్ర శాఖ ఎస్ ఎస్ ఏ ఉద్యోగులకు మద్దతు ప్రకటిస్తూ తీసిన కరపత్రాలను పంపిణీ చేశారు . ఈ కార్యక్రమంలో మండల కమిటీ జే. రాజు, కే. బిక్షపతి,కే.జయప్రకాష్, సత్యనారాయణ, ఎస్ ఎస్ ఎ ఉద్యోగులు ఎం. సుధాకర్, జె.కవిత, భాస్కర్ ,కవిత తదితరులు పాల్గొన్నారు.

# గ్రీన్ పార్క్ ఫంక్షన్ హాల్లో సౌత్ ఇండియా కుంగ్ ఫు, కరాటే పోటీలు

**● ఓవరాల్ ఛాంపియన్ షిప్ సాధించిన న్యూ పవర్ కుంగ్ ఫు విద్యార్థులు ● చాంపియన్షిప్ సాధించిన న్యూ పవర్ కుంగ్ ఫు విద్యార్థిని షర్ముఖ ● పోటీలలో, కథాస్‌లలో అనేక మెడల్స్ సాధించిన న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ విద్యార్థులు**





**తొలి అక్షరం/షాద్ నగర్, డిసెంబర్22:** షాద్ నగర్ పట్టణంలోని గ్రీన్ పార్క్ ఫంక్షన్ హాల్ లో రతన్ టాటా కప్ కు సంబంధించి కరాటే కుంగ్ ఫు ట్యాక్వాండో పోటీలు జరిగాయి. ఈ పోటీలకు వివిధ ప్రదేశాల నుంచి వచ్చిన విద్యార్థులు విద్యార్థులు వారి మాస్టర్ల తో పాటు పాల్గొన్నారు. చాంపియన్షిప్ కోసం జరిగిన ఈ పోటీలలో షాద్ నగర్ పట్టణానికి చెందిన న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ మాస్టర్ అహ్మద్ ఖాన్ ( బ్రూస్ లీ) ఆధ్వర్యంలో పాల్గొన్న కుంగ్ ఫు విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఓవరాల్ ఛాంపియన్ షిప్ ట్రోఫీ కైవసం చేసుకున్నారు. అదేవిధంగా న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీకి చెందిన షర్ముఖ అనే విద్యార్థిని ఛాంపియన్షిప్ ట్రోఫీని కైవసం చేసుకుంది. అంతేకాకుండా న్యూ పవర్ కుంగ్ ఫు అక్కడికి వచ్చింది అనేకమంది విద్యార్థులు పోటీలలో పాల్గొని కథాస్ లలో అనేక మెడల్స్ సాధించారు. ఓవరాల్ ఛాంపియన్షిప్ మరియు ఛాంపియన్షిప్ ట్రోఫీలను, అనేక మెడల్స్ తమ అకాడమీ విద్యార్థులు కైవసం చేసుకున్నందుకు మాస్టర్ అహ్మద్ ఖాన్ ( బ్రూస్ లీ ) విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా మాస్టర్ అహ్మద్ ఖాన్ ( బ్రూస్ లీ ) మాట్లాడుతూ కుంగ్ ఫు శిక్షణ వలన విద్యార్థుల శారీరక మానసిక సామర్థ్యం బలపడుతుందని, ముఖ్యంగా అమ్మాయిలకు ఈ విద్యలు చాలా అవసరమని, శారీరకంగా మానసికంగా బలంగా ఉండే విద్యార్థులు చదువులో మంచిగా రాణిస్తారని, భవిష్యత్తులో ఏ రకమైన ఇబ్బందులు లేకుండా మానసిక స్థైర్యంతో ముందుకు సాగుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో వీరాచారి మాస్టర్, కనకం యాదవ్ మాస్టర్, తాజుద్దీన్ మాస్టర్, బాలరాజ్ మాస్టర్, న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ మాస్టర్ అహ్మద్ ఖాన్ ( బ్రూస్ లీ )పాల్గొన్నారు.

## అయ్యప్పస్వామి..నర్సంపేట నియోజక వర్గం తెలంగాణ ప్రజానీకం సల్లంగుండాలి సామి: ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

**తొలిఅక్షరం/నర్సంపేట డిసెంబర్ 22:** నర్సంపేట శ్రీధర్మ శాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో 24వ మండల పూజ మహోత్సవాల్లో భాగంగ అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమానికి నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని,సూర్య యాగం,వరున యాగం,అయ్యప్ప స్వామి అభిషేకం పడిపూజ కార్యక్రమాల ను నిర్వహించారు.ఈ సందర్భంగాదొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలంతా నియోజకవర్గ ప్రజలంతా అయ్యప్ప స్వామి ఆశీర్వాదంతోఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ముందుకు సాగాలని పంటలు విరివిగా పండి అధిక దిగుబడి రావాలని ప్రజలంతా మానసిక ఆర్థిక అభివృద్ధి చెందాలని, ఆయురారోగ్యాలతో ఉండాలని అన్నారు. అనంతరం దేవాలయ పునర్నిర్మాణానికి ఆర్థిక సహకారం అందించిన దాతలను శాలువాతో సత్కరించి అభినందించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,దేవాలయ కమిటీ పడిపూజ అన్నదాన దేవాలయ నిర్మాణ దాతలు అయ్యప్ప స్వాములు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# యువత రాజకీయాల్లో రాణించాలి

**● బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి**



**తొలిఅక్షరం/నర్సంపేట డిసెంబర్ 22:**నర్సంపేటలో బిజెపి చేన్నరావుపేట మండల అధ్యక్షులు దుంక దువ్వ రంజిత్ఆధ్వర్యంలో చెరువుకొమ్ముతండ,ఎల్లాయిగూడెం నుండి యువకులు పాల్తీయ శశిందర్, భూక్యా రాజు,జరుపుల రవి మరియు బోడ శ్రీనివాస్ భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి సమక్షంలో బిజెపి కండువా కప్పుకొని పార్టీలో చేరడం జరిగింది ఈ కార్యక్రమంలో రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ...యువత కూడా రాజకీయాల్లో రాణించాలని తెలియజేశారు, రాజకీయాల్లో యువతకు భారతీయ జనతా పార్టీ పెద్దపీట వేస్తుందని తెలియజేశారు, జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ తరపున యువతకే పెద్ద ప్రాధాన్యత వేసి మెజార్టీ స్థానాలను కైవసం చేసుకుంటామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గుడిపూడి రాధాకృష్ణ, నర్సంపేట రూరల్ మండల అధ్యక్షులు గంగిడి మహేందర్ రెడ్డి,నెక్కొండ మండల అధ్యక్షులు నాయిని అశోక్, యువమోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్, యువ మోర్చా జిల్లా కార్యదర్శి ఎర్ర రాజు, యువమోర్చా నాయకులు అబ్బరబోయిన రాజు,భూక్య సుధాకర్,పడిదం హరికృష్ణ,రాజ్ గోపాల్ యువమోర్చా నాయకులు పార్టీ నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**తొలి అక్షరం/చెన్నారావుపేట డిసెంబర్ 22:** మండల కేంద్రంలోని జాగృతి విద్యానికేతన్ పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆదివారం 1994-2004 వరకు చదువుకున్న స్నేహితులు పాఠశాల ఆవరణలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా తాము చదువుకున్న రోజుల్లో తమ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకొని ఆనందంగా గడిపారు ..ఆనాడు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. పాఠశాల కరస్పాండెంట్ ఈగ సత్యనారాయణ ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు రమేష్ బిక్షపతి సంతోష్ వీరస్వామి నరసయ్య సంగీత విజయ మంజుల పూర్వ విద్యార్థులు గాదగోని రాజు ఈగ అచ్చుథ్ శంఖేషి రంజిత్ రాకం కార్తీక్ సందీప్ అశోక్ భద్రు స్వప్న శ్రీవాని మమత నీరటి శివకుమార్ అల్లి సతీష్ సిద్ద చిరంజీవి మరాటి రాజు చిరంజీవి ఆకారపు రాజు శివరాణి సరిత తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ చెక్కుల పంపణీ



**తొలి అక్షరం/చెన్నారావుపేట డిసెంబర్ 22:** సీఎం రిలీఫ్ చెక్కులను ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు పాపయ్య పేటలో బాధ్యత కుటుంబాలకు అనారోగ్యంతో బాధపడుతూ ప్రవేటు ఆసుపత్రిలో చికిత్స పొందే వారికి సీఎం సహాయనిధి పొందారు వరంగల్ జిల్లా కార్యదర్శి మొగలి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు చెక్కులను అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాపయ్యపేట గ్రామం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కంచ ప్రభాకర్. సొసైటీ డైరెక్టర్ మజ్జిగ రాంబాబు. మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు అమీర్. ఉప్పరి వీరస్వామి. మండల రవి. కుండే భద్రయ్య.మొర్రి వీరస్వామి. జిల్లా ఎస్సీ సెల్ నాయకుడు కన్నం సందీప్.మాజీ వార్డు మెంబర్ మేడి సంతోష్ .తాళ్ల సమ్మయ్య. కంచ అశోక్. అబ్బదాసి సదాకర్. కాంగ్రెస్ యూత్ నాయకులు సాయి. వినోద్. జన్ను శ్రీకాంత్. కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## కుంగ్ ఫు పోటీల్లోలో కొందుర్గు విద్యార్థుల ప్రతిభ



**తొలి అక్షరం/కొందుర్గ, డిసెంబర్22:** రంగారెడ్డి జిల్లా,షాద్ నగర్ గ్రీన్ పార్క్ ఫంక్షన్ హాల్ లో నిర్వహిస్తున్నటువంటి రతన్ టాటా మెమోరియల్ టోర్నమెంట్ కు కొందుర్గ న్యూ మాక్స్ కుంగ్ ఫు మాస్టర్ రమేష్ విద్యార్థులు పోటీలు పాల్గొనడం జరిగింది.ఈ పోటీల్లో కటాస్ విభాగంలో మొదటి స్థానం సాధించిన వేదాంశ,రెండో స్థానలో వైష్ణవి మేఘన మూడో స్థానలో మైథిలి క్రీడాకారులు గోల్డ్ మెడల్స్ సాధించినా క్రీడాకారులకి సర్టిఫికెట్స్ మరియు మెమొంటోస్ గెలుపొందిన విద్యార్థులకు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమానికి శివకోటి,నందు రాము,నరేష్,బాలరాజ్ పాల్గొన్నారు. మాస్టర్ రమేష్ ఒక ప్రకటనలు తెలిపారు.

## చిన్నారి ప్రధమ పుట్టినరోజున ఆశీర్వదించిన రాణా ప్రతాప్ రెడ్డి

**తొలిఅక్షరం/నర్సంపేట డిసెంబర్ 22:**నియోజకవర్గంలోని ఖానా పురం బుధరావుపేట గ్రామానికి చెందిన సత్తార్ పాషా(సోని)-సభా పర్వీన్ ల కుమారుడు మోతిన్ మొదటి పుట్టిన రోజు వేడుకలలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా.గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఈ కార్యక్రమం లో ఖానాపురం మండల నాయకులు లోకసాని రజినీకాంత్ రెడ్డి,గోపగాని హారి,అశోక్,ఎర్ర కళ్యాణి, యువ మోర్చ జిల్లాప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్,యువ మోర్చ జిల్లా కార్యదర్శి ఎర్రరాజు,అబ్బరబోయిన రాజు, ప్రశాంత్,ఖానాపురం మండల యువ మోర్చ అధ్యక్షులు ఆకుల హేమంత్,వినోద్ మరియు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమం

- చెర్కు శివ ఆధ్వర్యంలో అయ్యప్ప పడి పూజ
- పడిపూజ కార్యక్రమాలు నిర్వహించిన గురు స్వామి గిరిషన్ నాయర్
- ప్రతి ఒక్కరి మదినిండా అయ్యప్ప నామస్మరణ, అద్భుతమైన అలంకరణ, అత్యద్భుతమైన పాటలు
- అయ్యప్ప పడిపూజ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, కేశంపేట మాజీ ఎంపీపీ రవీందర్ యాదవ్







**తొలి అక్షరం/షాద్ నగర్, డిసెంబర్22:** పడి పూజ అనేది 18 పవిత్ర మెట్ల పదునెట్టంపాడి పూజ, ఇది పుష్పాభిషేకం అని పిలువబడే విగ్రహానికి పుష్ప స్నానం చేయించి గురు స్వామి ఆధ్వర్యంలో నిర్వహించుకునే తంత్ర పూజ. స్వామి అయ్యప్ప.. శరణం అయ్యప్ప.. మణికంఠ మందారం.. గురుస్వాములు బంగారం అంటూ కరిమళవాసుడు అయ్యప్ప స్వామిని కొలుస్తూ ఈ రోజు షాద్ నగర్ ఈద్గాకు దగ్గరగా చెర్కు శివ ఆధ్వర్యంలో గురు స్వామి గిరిషన్ నాయర్ చేతుల మీదుగా పడి పూజామహోత్సవం వైభవంగా నిర్వహించారు. అరటి బోదలతో అద్భుతమైన గుడి అలంకరణ, 18 మెట్ల తో కూడిన పదునెట్టం బడి అలంకరణ, వివిధ రకాల పువ్వులతో పుష్పాభిషేకం, తమ అద్భుత గాత్రాలతో అత్యద్భుతంగా అయ్యప్ప స్వామి పాటలు పాడిన స్వాములు, అనంతరం అయ్యప్ప పడి కార్యక్రమం, ఇలా పడిపూజ కార్యక్రమం అద్భుతంగా అత్యద్భుతంగా కన్నుల పండుగగా సాగింది. అయ్యప్ప పడిపూజ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, కేశంపేట మాజీ ఎంపీపీ రవీందర్ యాదవ్ హాజరయ్యి, ప్రత్యేక పూజలు నిర్వహించి, అయ్యప్ప స్వామిని సేవించి మంచి ఆరోగ్యం, శ్రేయస్సు, ప్రయత్నాలలో విజయం మరియు ఆధ్యాత్మిక పరిణామంతో సహా జీవితంలోని వివిధ కోణాల కోసం, ఆశీర్వాదం కోసం ఈ పూజ నిర్వహించబడుతుందని, అయ్యప్ప స్వామి దయవలన షాద్ నగర్ నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. అయ్యప్ప స్వామి పడిపూజను నిర్వహించిన చెర్కు శివను పడిపూజకు విచ్చేసిన అయ్యప్ప స్వాములు అందరూ చెర్కు శివ అయ్యప్ప స్వామి అనుగ్రహంతో అభివృద్ధి పథంలో కొనసాగాలని, ఇలాగే మరిన్ని కార్యక్రమాలు నిర్వహించాలని, అయ్యప్ప భగవంతుని ఆశీర్వాదాలు ఎప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. అయ్యప్ప పడిపూజ కార్యక్రమంలో బాబు గురు స్వామి, పిల్లి శేఖర్ స్వామి, నరసింహ స్వామి, అంబటి శేఖర్, పిల్లి సాయి, పట్టణానికి చెందిన అనేక మంది స్వాములు,పాల్గొన్నారు.

# కరాటేతో ఆత్మరక్షణ

- చిన్నారులను కరాటే విద్యలో ప్రోత్సాహించాలి
- పిల్లలను ప్రయోజకులుగా తీర్చిదిద్దాలి
- యాదవ్ బుడోఖాన్ కరాటే క్లబ్ 38వ వార్షికోత్సవంలో ఏసీపీ రంగస్వామి, సీఐ విజయ్ కుమార్, మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్






**తొలి అక్షరం/షాద్ నగర్, డిసెంబర్22:** కరాటేతో ఆత్మరక్షణ ఉండడంతో పాటు మనని మనం కాపాడుకోవడం ఆపదలో ఉన్నవారిని కాపాడవచ్చు అని షాద్నగర్ ఏసీపీ రంగస్వామి, సీఐ విజయ్ కుమార్, మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్ అన్నారు. పట్టణంలోని విజయనగర్ కాలనీ పార్క్ లో యాదవ్ బుడోఖాన్ కరాటే క్లబ్ 38వ వార్షికోత్సవంలో వారు పాల్గొని మాట్లాడారు. పిల్లలను ప్రయోజకులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. బాలికాలందరు కరాటే తప్పకుండా నేర్చుకోవాలన్నారు. కరాటేతో శరీర దారుఢ్యం, మానసిక ఉల్లాసం ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా ఎంతో మందికి కరాటే నేర్పిన మాస్టర్లు సాయినాథ్, ఉత్తేజ్ ను అభినందించారు. ఈ సందర్భంగా మాజీ చైర్మన్ విశ్వం, మాజీ కౌన్సిలర్ విజయ్ కుమార్, విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర నాయకుడు బండారి రమేష్ మాట్లాడుతూ చిన్నారులను చిన్నతనం నుంచే కరాటే విద్యలో రాణించే విధంగా అందరూ ప్రోత్సహించాలన్నారు. యాదవ్ బుడోఖాన్ కరాటే క్లబ్ ఫౌండర్ మల్లేష్ యాదవ్ సేవలను కొనియాడారు. డాక్టర్లు కార్తిక్, రఘుసాయిరాం, సూచిత్ర, స్థానికులు బెజుగం రమేష్, అనురాధ, మాస్టర్లు పాల్గొన్నారు.

# టాటా రత్న మెమోరియల్ టోర్నమెంట్ ఏర్పాటు అభినందనీయం

- యుద్ధ విద్యలు దేహదారుఢ్యం తోపాటు ఆత్మ రక్షణకు ఎంతగానో దోహదపడతాయి..
- టాటా రత్న మెమోరియల్ టోర్నమెంట్ సౌత్ ఇండియన్ కుంపు కరాటే టైక్వాండో ఛాంపియన్షిప్ ముగింపు వేడుకలు....




**తొలి అక్షరం/షాద్ నగర్, డిసెంబర్22:** దేశం గర్వించదగ్గ మహనీయుడు టాటా రత్న అని అటువంటి మహోన్నత వ్యక్తి పేరిట టోర్నమెంట్ను నిర్వహించడం అభినందనీయమని బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు మద్దూరి ఫౌండేషన్ చైర్మన్ మద్దూరి అశోక్ గౌడ్ అన్నారు ఆదివారం పట్టణంలోని గ్రీన్ పార్క్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన సౌత్ ఇండియన్ కరాటే కుంగ్ టైక్వాండో టాటా రత్న మెమోరియల్ టోర్నమెంట్ చాంపియన్షిప్ ముగింపు వేడుకల్లో మద్దూరి అశోక్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు ఈ సందర్భంగా భరతమాత చిత్రపటానికి పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు అనంతరం మద్దూరి అశోక్ గౌడ్ మాట్లాడుతూ యుద్ధ విద్యలు దేహదారుద్యంతోపాటు శారీరక మానసిక వికాసాన్ని పెంపొందించడమే కాకుండా ఆత్మ రక్షణకు ఎంతగానో దోహదపడతాయని అన్నారు ప్రతి ఒక్కరు యుద్ధ విద్యలపై ఆసక్తిని పెంపొందించుకోవాలని కోరారు తల్లిదండ్రులు సైతం చిన్నారులకు ఆత్మరక్షణ విద్య పైన అవగాహన కల్పించి ప్రోత్సహించాలని సూచించారు సౌత్ ఇండియన్ కరాటే కుంపు థాయికాండవో పోటీలకు తెలంగాణ ఆంధ్రప్రదేశ్ కర్ణాటక మహారాష్ట్ర వంటి రాష్ట్రాల నుంచి ఛాంపియన్షిప్ దక్కించుకునేందుకు పోటీపడ్డారని పోటీలో ఎంతోమంది పాల్గొన్న విజయం ఒకరికే దక్కుతుందని ఓడిపోయామని ఆవేదన చెందకుండా గెలిచేందుకు ఓటమిని గెలుపు సోపానాలుగా మార్చుకోవాలని సూచించారు పోటీలో పాల్గొన్న వారికి అభినందనలు తెలిపారు అనంతరం నిర్వాహకులు బాలరాజ్ మాదిరాజ్, వద్దే దేవేందర్ లు ముఖ్య అతిథి అశోక్ గౌడ్ ని శాలువా పూలమాలతో సత్కరించారు ఈ కార్యక్రమంలో కాకతీయ హై స్కూల్ ప్రిన్సిపాల్ స్వాతి రెడ్డి, పుర ప్రముఖులు టైక్వాండో ఛాంపియన్షిప్ నిర్వాహకులు పాల్గొన్నారు.

# మాజీ కేంద్రమంత్రి, మాజీ ఎంపీ గడ్డం వెంకటస్వామి (కాక) ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రజలకు చేసిన సేవలు ఎనలేనివి

- తొర్రూర్ డిప్యూటీ తహసిల్దార్ ఉప్పల నరసయ్య
- మాజీ ఎంపీ, మాజీ కేంద్ర మంత్రి గడ్డం వెంకటస్వామి వర్ధంతి వేడుకలు



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) డిసెంబర్ 22:** మాజీ కేంద్రమంత్రి, మాజీ పార్లమెంటు సభ్యులు కీర్తిశేషులు గడ్డం వెంకటస్వామి (కాక) ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రజలకు చేసిన సేవలు ఎనలేనివని తొర్రూర్ డిప్యూటీ తహసిల్దార్ (ఇంచార్జ్ తహసిల్దార్) ఉప్పల నరసయ్య అన్నారు. ఆదివారం తొర్రూర్ తహసిల్దార్ కార్యాలయంలో మాజీ పార్లమెంటు సభ్యులు గడ్డం వెంకటస్వామి (కాక) వర్ధంతి సందర్భంగా కాక చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రికార్డ్ అసిస్టెంట్ సందీప్, ఆఫీస్ సబార్డినేట్ (ఓఎస్) దూగుంట శ్రీనివాసరావులు మాట్లాడుతూ.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో పార్లమెంటు సభ్యుడిగా భారత జాతీయ కాంగ్రెస్ పార్టీలో ముఖ్య సభ్యునిగా కొనసాగుతూ ఉమ్మడి రాష్ట్ర తెలుగు ప్రజలకు ఎన్నో సేవలు అదించిన మహనీయుడు కాకా అని కొనియాడారు. కాకా సేవలు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాల ప్రజలు మరిచిపోరని.. వారు చేసిన సేవలు తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి ఉంటాయని కొనియాడారు.

## విద్యుత్తు షాక్‌తో పోస్టల్ ఉద్యోగి మృతి..



**తొలి అక్షరం/నెల్లికుదురు,డిసెంబర్22:** విద్యుత్తు షాక్ తో ప్రమాదవశాత్తు పోస్టల్ డిపార్టుమెంటులో పనిచేస్తున్న ఉద్యోగి మృతి చెందిన సంఘటన మండ లంలోని రాజుల కొత్తపల్లి గ్రామాల్లో చోటుచేసుకుంది. ఎస్సై రమేష్ బాబు కథనం ప్రకారం, రాజుల కొత్తపల్లి గ్రామానికి చెందిన మహమ్మద్ అబ్బాస్అలీ (59)సంవత్సరాలు పోస్టుమాన్ గా పనిచేస్తున్నాడు.ఆదివారంఉదయం అందజా 8.30 గంటల సమయములో తన ఇంటి ముందు ఉన్న రేకుల పందిరి పై కోతులుఎగరడంతో కిందికి జారగా రేకుల పందిరికి అమరచిన కరెంటు వైరు షర్ట్ సర్క్యూట్ అవడముతో అది గమనించక అట్టి రేకులపందిరిని సరి చేస్తుండగా ప్రమాద వశాత్తూ చేతులకి కరెంటు తగిలి క్రింద పడిపోయిఅక్కడికక్కడే చనిపోయాడని,మృతుని భార్య యాకుబ్ బీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## రాష్ట్ర విద్యా వైజ్ఞానిక మహాసభలను విజయవంతం చేయండి

- టీఎస్‌యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మురళీకృష్ణ
- రాష్ట్ర మహాసభల గోడపత్రికలను ఆవిష్కరించిన టీఎస్‌యుటిఎఫ్ మండల శాఖ




**తొలి అక్షరం/నెల్లికుదురు, డిసెంబర్ 22:** ఈ నెల 28,29,30 వ తేదీలలో నల్లగొండ జిల్లాలో జరుగనున్న రాష్ట్ర విద్యా వైజ్ఞానిక మహాసభలను విజయవంతం చేయలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మురళీకృష్ణ పిలుపు నిచ్చారు.ఆదివారం నెల్లికుందురు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్లను జిల్లా అధ్యక్షులు మురళి కృష్ణ టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షులు రంజిత్ కుమార్ తో కలిసి ఆవిష్క రించారు. అనంతరం మురళీకృష్ణ రంజిత్ కుమార్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ఐక్య ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర మహాసభలు డిసెంబర్ 28, 29, 30 తేదీల్లో నల్లగొండలో నిర్వహించబడుతాయని రాష్ట్ర వ్యాప్తంగా అత్యధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. విద్యారంగా స్థితిగతులపై ఉపాధ్యాయుల సమస్యలు చర్చలు జరిపి పరిష్కార దిశగా కార్యచరణ రూపొందించడానికి ఈ మాసభలు దోహదపడుతాయని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవి, నాయకులు జనార్ధన్, భాస్కర్, యుగంధర్, శేఖర్, మధుబాబు, ఉపాధ్యాయ బృందంలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మీడియా సమావేశం

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి. సైదులు),డిసెంబర్22:** హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా విలేఖరుల సమావేశంలో వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు,హన్మకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి,వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# కళ తప్పుతున్న సినిమా రంగం

**● వినోదం, విజ్ఞానం అందించే సినిమా రంగం కళ తప్పుతోంది ● అసత్యం,అతిశయోక్తి సినిమాలు ఊపందుకున్నాయి ● మాస్ మసాల సినిమాలు నిర్మాతలకు కాసుల వర్షం కురిపిస్తున్నాయి ● మీరా సంగీత మండలి అధ్యక్షులు పింగళి వెంకటేశ్వర రావు**

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),డిసెంబర్22:** ఇటీవలి కాలంలో వస్తున్న సినిమాల్లో కమర్షియల్ హంగులు తప్ప, వినోదం, విజ్ఞానం అనే మాటే లేకుండా పోయింది. ఆనాటి మాయాబజార్,లవకుశ లాంటి సినిమాలు రజతోత్సవాలు, శతదినోత్సవాలు జరుపుకున్నాయి.వందల కోట్ల వ్యయంతో ఇప్పుడు నిర్మిస్తున్న సినిమాలు పట్టున పది రోజులు కూడా ఆడటం లేదు.గత కొంత కాలంగా కమర్షియల్ సినిమాల జోరు పెరగడంతో నిర్మాతల పంట పండుతుంది.**హీరోల ప్రాధాన్యత పెరుగుతోంది:** కాని అదంతా వ్యాపారం,సమాజహితం ఈసమంతైన లేక పోవడం విచారకరం.రక్త పాతం, హింస, దోపిడి, అశ్లీల నృత్యాలు సినిమాలకు కథాంశాలుగా మారిపోయాయి.కళారూపాలన్నింటిలోనూ మనకు అత్యంత ముఖ్యమైంది సినిమా అంటుంటారు. సినిమాలు రాకముందు వీది నాటకాలు ప్రదర్శించే వారు. ఆనాటి నాటకాల్లో వినోదం, విజ్ఞానం,చరిత్ర, వర్తమానం, మానవత్వం,నిజాయితీ,దేశ భక్తి, సామాజిక చైతన్యం,సాంఘీక బాధ్యతలతో పాటు కళాత్మకతను ప్రేక్షకులకు అందించారు.స్వతంత్ర్యం వచ్చిన తొలి రోజుల్లో సినిమా రంగం కూడా అదే వరవడిని కొనసాగించింది.సినిమాల ద్వారా సమాజంలో మెరుగైన మార్పును ఆశిస్తుంటారు. ప్రేక్షకులపై సినిమా ప్రభావం ఆ స్థాయిలో ఉంటుందని నమ్ముతుంటారు.అందుకే సినిమాల నుండి సమాజహితాన్ని ఆశించిన ప్రభుత్వాలు ఈ రంగానికి ఎంతో ప్రాధాన్యతను ఇస్తూ వస్తున్నాయి. అనేక రాయితీలు కల్పిస్తున్నాయి.సినీ పరిశ్రమకు పలు ప్రయోజనాలు కలిగిస్తున్నాయి.కాలక్రమేన సిని పరిశ్రమలో వ్యాపార ధర్మం పెరిగింది.సమాజ హితం విస్మరించింది. వ్యాపారం చేసుకొని లాభాల కోసం సినిమాలు నిర్మించే నిర్మాతల సంఖ్య నానాటికి పెరిగిపోతుంది. అందువల్లనే మాస్ మసాల సినిమాలు జోరందుకున్నాయి.హింస,రక్తపాతం, దోపిడీలు కథాంశాలుగా మారిపోయాయి. **దేశ సంపదను దోచే వారిని హీరోలుగా చూపించే పరిస్థితి దాపురించింది:** ఇలాంటి సినిమాల వల్ల అనేక ఘోరాలు, నేరాలు, అనర్ధాలు,అవాంచనీయ సంఘటనలు జరుగుతున్నాయి. గ్రామీణుల నిజ జీవితాలకు దగ్గరగా ఉన్న బలగం సినిమా ఇటీవల ఓ సంచలనం. ఆ సినిమా తీయడానికి చేసిన ఖర్చు కూడా చాలా తక్కువ. నటీనటులు పెద్దగా పేరున్నవారు కాదు. అయిన జన జీవితాలను హత్తుకున్న బలగం స్థాయిలో వందల కోట్ల పెట్టుబడితో నిర్మించిన మాస్ మసాల సినిమాలు ప్రేక్షకుల ఆదరణ పొందలేక పోయాయి. ఊరూరా బలగం సినిమాను చూడని వారంటూ లేరంటే అతిశయోక్తి కానే కాదు.ఇటీవల విడుదలైన ఆర్ఆర్ఆర్, పుష్ప -2 సినిమాలు, డబ్బులు సంపాదించాయే తప్ప,సామాన్య ప్రేక్షకుల నుండి ఆ స్థాయిలో ఆదరణ పొందలేక పోయాయనేది జగమెరిగిన సత్యం.సినిమా అంటే అలా ఉండాలని తెలుగు ప్రేక్షకులు కోరుకుంటున్నారనడానికి ఇంతకు మించిన ఉదాహరణ మరొకటి లేదనుకుంటాను. వినోదం, విజ్ఞానం, కళాత్మకత, దేశభక్తి, సమాజహితం, మానవత్వం, నిజాయితీ, కుటుంబ అనుబంధాలు ఇతివృత్తంగా సినిమాలు వచ్చిన రోజుల్లో సినిమా హాళ్లు ప్రేక్షకులతో క్రిక్కిరిసి పోయాయి.బండెనుకబండి కట్టుకొని గ్రామీణులు సమీప పట్టణాల్లోని సినిమా థియేటర్లకు వచ్చిన రోజులను విస్మరించలేము. ఆనాటి సినిమాలు విలువలతో కూడిన సమాజ హితాన్ని ఆశించి నిర్మించబడ్డాయి.నిర్మాతలు లాభాపేక్ష లేకుండా దేశ భక్తితో సినిమాలు తీశారు.నటీనటులు కూడా మానవత్వానికి, నిజాయితీకి విలువనిచ్చారు. వినోదంతో పాటు సందేశం ఉండే విధంగా సినిమాలు ప్రేక్షకుల ముందుకు వచ్చేవి. **కాలం మారింది:** నిర్మాతల ప్రాధాన్యత తగ్గింది.అనేక సినిమాలకు దర్శకుడు, హీరో తప్ప నిర్మాత ఎవరనేది ప్రేక్షకునికి తెలియని పరిస్థితి ఏర్పడింది.హీరోకు అనుగుణంగా నిర్మాతలు సినిమాలు తీస్తున్నారు.మాస్ మసాల జోడించి పది రోజులు ఆడితే చాలు జేబులు నింపుకోవచ్చు అనే ధోరణితో వ్యవహరిస్తున్నారు. దీంతో సమాజంలో దుష్పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి.ఇప్పుడు వచ్చే సినిమాల్లో కమర్షల్ హంగులు తప్ప వినోదం, విజ్ఞానం మచ్చుకైన కనిపించవు.హింస,రక్తపాతం,దోపిడీదారులను హీరోలుగా



చిత్రీకరించడంతో సినిమాల వల్ల ఎన్నో ఘోరాలు,అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి.ఇటీవల ఒక సినిమా విడుదలైంది.ఆ సినిమాను ప్రేక్షకుల మధ్య కూర్చొని చూసేందుకు హీరో థియేటర్ కు వచ్చాడు. ఈ సందర్భాంగా జరిగిన తొక్కిసలాటలో ఒక మహిళ మృతి చెందగా ఆమె కుమారుడు చావు బతుకుల మధ్య ఆసుపత్రిలో కొట్టుమిట్టాడుతున్నాడు.ఈ కేసుకు సంబందించి హీరోపై పోలీసులు చట్టపరమైన చర్యల్లో భాగంగా జైలుకు పంపించారు. ఆ హీరో జైలులో అడుగు పెట్టిన వెంటనే, ఆఘ మేఘాల మీద యంత్రాంగమంతా కదిలింది.రాత్రి పొద్దుపోయిన తర్వాత జైలులోపలికి వెళ్లిన ఆ హీరో తెల్లవారే సరికే ఇంటికి చేరుకున్నారు. ఆయనను పరామర్శించడానికి సినిమా రంగం వరసకట్టింది. కాని సినిమా విడుదల సందర్భంగా చనిపోయిన మహిళ కుటుంబాన్ని పరామర్శించడానికి ఏ ఒక్క సినీ ప్రముఖుడు ముందుకు రాలేదు.ప్రేక్షకుల ఆదరాభిమానాలతో కోట్లకు కోట్లు సంపాదించుకొని సెలెబ్రిటీగా సమాజంలో గుర్తింపు పొందుతున్న సినీ రంగం ఆదే ప్రేక్షకుల విషయంలో ఎంత చిన్న చూపుతో వ్యవహరిస్తుందనడానికి ఈ సంఘటనే సరైన ఉదాహరణ.

# డిజిటల్ చానల్స్ జర్నలిస్టులపై దాడులు జరగడం సమంజసం కాదు

**● డిజిటల్ జర్నలిస్టులు ఏకం కావాలి**

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),డిసెంబర్22:** డిజిటల్ చానల్స్ స్వసంత్ర గొంతు లపై దాడులు అక్రమ కేసులు పెరుగుతున్న సందర్భంగా ప్రభుత్వం నుండి అందవలసిన అక్డేషన్లు హెల్త్ కార్డులు ఇంటి స్థలాల లాంటి కనీస హక్కులను డిజిటల్ జర్నలిస్టులను దూరం పెడుతున్నారని ముఖ్య ఉద్దేశంతో ఆదివారం రోజు హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సుందర్ భాను ల అధ్యక్షతన డిజిటల్ చానల్స్ జర్నలిస్ట్ మీట్ అనే కార్యక్రమం ఏర్పాటు చేసి రౌండ్ టేబుల్ కార్యక్రమాన్ని డిజిటల్ చానల్స్ సీఈవోలు జర్నలిస్టులు పాల్గొని మన సమస్యలపై హక్కుల కోసం గొంతు కలుపుదామని రౌండ్ టేబుల్ సమావేశంలో నిర్ణయించారు. **డిజిటల్ జర్నలిస్టుల డిమాండ్లు:** డిస్టాల్ మీడియా జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని రక్షణ కల్పించాలని న్యూస్ అనాలసిస్ అందిస్తున్న డిజిటల్ చానల్స్ ఈ పేపర్స్ ను మీడియా గా గుర్తించాలని డిజిటల్ మీడియాలో పనిచేస్తున్న జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు హెల్త్ కార్డులు ఇవ్వాలని డిజిటల్ మీడియా జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు



ఇవ్వాలని ప్రభుత్వ డిపార్ట్మెంట్ల ప్రకటనలు డిజిటల్ మీడియాకు కూడా ఇవ్వాలని యూట్యూబ్ ఛానల్స్ అక్రిడేషన్ జీవోను సవరించాలని ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. **డిజిటల్ చానల్స్ భవిష్యత్తు కార్యాచరణపై చర్చ:** డిజిటల్ జర్నలిస్టుల డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని దాడులకు కేసులకు గురైన వారికి లీగల్ సర్వీలు అందించాలని దీనికోసం లీగల్ టీం ను ఏర్పాటు చేసుకోవాలని స్కిల్స్ టెక్నాలజీ వర్క్ షాపులు నిర్వహించుకోవాలని డిజిటల్ చానల్స్ కు వస్తున్న థర్డ్ పార్టీ క్లెయిమ్స్ మానిటైజేషన్ పై అవగాహన కల్పించాలని



దానికోసం సహరించి కోవాలని చానల్స్ స్వతంత్రతను కాపాడుకోవాలని ఈ సమావేశంలో చర్చించుకోవడం జరిగింది.అనంతరం డిజిటల్ చానల్స్,జర్నలిస్టుల నూతన కమిటీని ఏర్పాటు చేసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆలిండియా వెబ్ ఛానల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బాలకృష్ణ,ఆన్లైన్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కే తిరుపతిరెడ్డి,వివిధ డిజిటల్ న్యూస్ ఛానల్ సీఈఓ లు జర్నలిస్టులు దాదాపు 50 డిజిటల్ చానల్స్ ప్రతినిధులు తదితరులు ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్నారు.

# నెహ్రూ యువ కేంద్ర బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ ఆధ్వర్యంలో ముగించిన ఆటల పోటీలు

**● బహుమతులు ప్రధానం చేసిన బీజేపీ సీనియర్ నాయకులు చంద్రరెడ్డి**



**తొలి అక్షరం/కరీంనగర్,డిసెంబర్ 22:** కరీంనగర్ జిల్లా: గన్నేరువరం - నెహ్రూ యువ కేంద్ర (ఎన్.వై.కె.ఎస్) మరియు యువ చైతన్య యూత్ క్లబ్ ఆధ్వర్యంలో గన్నేరువరం మండలకేంద్రంలో జడ్.పి.హెచ్.ఎస్ క్రీడా ప్రాంగణంలో



నిర్వహించిన కబడ్డీ,వాలీబాల్,బ్యాట్మెంటన్, రన్నింగ్ ,షాట్ పుట్,క్రీడల్లో సుమారు 150 మంది యువకులు పాల్గొన్నారు.వాలీబాల్,కబడ్డీ,సుమారు 12 టీములు పాల్గొన్నాయి. ఇందులో కబడ్డీ. గన్నేరువరం టీం గెలుపొందారు. వాలీబాల్ రేపాక టీం విజేతలుగా నిలిచారు. గెలిచిన టీమ్లకు ఖాసీంపేట మాజీ ఎంపీటీసీ ఏలేటి చంద్రారెడ్డి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. మెడల్స్, ప్రశంసా పత్రాలు, ఇవ్వడం జరిగింది. ఏలేటి చంద్రా రెడ్డి మాట్లాడుతూ యువత క్రీడా ప్రాంగణంలో తమ సమయాన్ని ఎక్కువగా వెచ్చించి వారి జీవితానికి బాటలు వేసుకోవాలని క్రీడలు మానసిక ఉల్లాసాని కలగజేస్తాయని ఒత్తిడి నుంచి దూరం చేస్తాయని మంచి వ్యాయామంగా కూడా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పీఈటీలు నరహరి, ప్రశాంత్, యువ చైతన్య యూత్ క్లబ్ సభ్యులు అనిల్ రెడ్డి, రేపాక బాబు సభ్యులు పాల్గొన్నారు.

# అన్నపూర్ణ టిఫిన్ సెంటర్‌ను ప్రారంభించిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్



**తొలి అక్షరం/వెల్గటూర్,డిసెంబర్ 22 :**జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కేంద్రంలో అన్నపూర్ణ టిఫిన్ సెంటర్ ను ఆదివారం మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మేడారం సహకార సంఘం అధ్యక్షులు బలరాం రెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ పార్టీ వెల్గటూర్, ఎండపల్లి మండల శాఖ అధ్యక్షులు చల్లూరి రామచంద్ర గౌడ్, సింహాచలం జగన్, ప్రధాన కార్యదర్శి జూపాక కుమార్, పత్తిపాక వెంకటేష్, కూనమల్ల లింగయ్య, మూగల సత్యం, జగదీష్, రంగు తిరుపతి గౌడ్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద దళిత సంఘాల నిరసన




**తొలి అక్షరం/జగిత్యాల, డిసెంబర్ 22:** జగిత్యాల జిల్లా కేంద్రంలో దళిత సంఘాలఆధ్వర్యంలో కేంద్రమంత్రి అమిత్ షా వాక్యాలని నిరసిస్తూ క్షమాపణ చెప్పాలని కోరుతూ నిరసన వ్యక్తం చేశారు. జిల్లా కేంద్రంలోని తాసిల్ చేరస్తాలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కేంద్రమంత్రి అమీషా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని అవమానించే విధంగా వ్యాఖ్యలను నిరసిస్తూ వెంటనే బేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తూనిరసన చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సి ఎస్టీ అట్రాసిటీ కమిటీ మాజీ సభ్యులు దుమాల రాజ్ కుమార్, సీనియర్ నాయకులు బొల్లి శేఖర్, బొల్లంపల్లి సంపత్ కుమార్, దుమాల గంగాధర్, Tmrps జిల్లా అధ్యక్షులు గంగాధర నరేష్, అడ్వకేట్ మహేష్,అర్బన్ మండల అధ్యక్షులు బిరుదుల గంగారాం, దుబ్బ లింగయ్య,దుమలా కిషోర్, శేషిధర్, ఖలీం,సంగెపు ముత్యం,మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు అగ్ని ప్రమాదం






**తొలి అక్షరం/జగిత్యాల,డిసెంబర్ 22:** జగిత్యాల జిల్లా మండలం పొలాస గ్రామంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో గంగారం అనే వ్యక్తి ఇంటికి అంటుకున్న మంటలు అగ్నికి ఆహుతి అయిన ఇల్లు ఎవరు ఇంట్లో లేని సమయంలో అంటుకున్న మంటలు., లక్షల్లో జరిగిన ఆస్తి నష్టంమల్లన్నపేట లో మల్లికార్జున స్వామిని దర్శించుకునేందుకు వెళ్లిన కుటుంబ సభ్యులు వివరాలు తెలియాల్సి ఉంది.

